విద్యార్థుల ప్రతిభ

టేకులపల్లి : విద్యార్థులతో ఉపాధ్యాయులు

పినపాక : టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులతో టీఎంఎఫ్ కమిటీ సభ్యులు

టేకులపల్లి, నవంబర్ 29: తెలంగాణ గణిత ఫోరం శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించింది. ఇంగ్లీష్ మీడియం విభాగంలో వరుసగా మొదటి స్థానాలను వి.శ్రీహరిణి, నీరజ్, అక్షిత్: తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానాన్ని వికాస్ సాధించారు. వీరంతా ఈ పాఠశాల విద్యార్థులే. వీరిని మ్యాథ్స్ టీచర్లు స్వరూప, సురేష్, రాణి, లెనిన్, హెచ్ఎం శ్రీనివాస్ అభినందించారు.

పినపాక, నవంబర్ 29: మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం తెలంగాణ గణిత ఫోరం శుక్రవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించింది. ఇంగ్లీష్ మీడియం విభాగంలో పినపాక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు వి.మాధురి– ప్రథమ, ఎ.శివశంకర్– ద్వితీయ, జడ్పీహెచ్ఎస్ దుగినేపల్లి విద్యార్థి బి.రమ్య– తృతీయ బహుమతి సాధించారు. తెలుగు మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ ఈ–బయ్యారం విద్యార్థి ఓ.పావని– ప్రథమ, పి.అస్మిత– ద్వితీయ, ఆర్.లహరి– తృతీయ బహుమతి సాధించారు. ఎంఈవో కె.నాగయ్య, పినపాక జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు కె.రమణ, ఫోరం బాధ్యులు బి.రాంబాబు, జి.సెల్వియా, పవన్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయం తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో మధు

చంద్రుగొండ, నవంబర్ 29: స్థానిక తహసీల్ కార్యాలయాన్ని కొత్తగూడెం ఆర్డీవో డి.మధు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమగ్ర కుల గణన సర్వే వివరాలను తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తహసీల్దార్ సంధ్యారాణి, డిప్యూటీ తహసీల్దార్ ఎల్.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టుకు రామానుజవరం విద్యార్థులు

మణుగూరు టౌన్, నవంబర్ 29: కొత్తగూడెంలో గురువారం జరిగిన చెకుముకి జిల్లాస్థాయి టాలెంట్ టెస్టులో మణుగూరు మండలంలోని రామానుజవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.తేజస్వి (10వ తరగతి), సిహెచ్.హేమశ్రీ (10వ తరగతి), హర్షిణి(9వ తరగతి) ప్రథమ స్థానాన్ని సాధించారు. ఆదిలాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి టెస్టుకు ఎంపికయ్యారు. మండల వనరుల కేంద్రంలో శుక్రవారం వీరిని ఎంఈవో స్వర్ణజ్యోతి, పాఠశాల హెచ్ఎం యశోద అభినందించారు. టీచర్లు రమేష్, వనిత, భుజంగరావు, వీవీ కోటేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

గొత్తికోయ కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

మణుగూరు టౌన్, నవంబర్ 29: మండలంలోని బడుగుల గొత్తికోయ గ్రామంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది, కొత్తగూడెం స్పెషల్ పార్టీ పోలీసులు శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామస్తులకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు.

ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

ఇల్లెందు, నవంబర్ 29: ఇల్లెందు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్‌ను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ శ్రీకాంత్ శుక్రవారం ప్రారంభించారు. మేనేజర్ అంకుషావలి, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, టీపీవో సతీష్, కౌన్సిలర్లు అంకెపాక నవీన్, కుమ్మరి రవీందర్, సయ్యద్ ఆజం తదితరులు పాల్గొన్నారు.

రేపు నాగుల్ మీరా ఉర్సు ప్రారంభం

ఇల్లెందు, నవంబర్ 29: మండలంలోని సత్యనారాయణపురం నాగుల్ మీరా ఉర్సు షరీఫ్ ఈ నెల 30న ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో, దర్గా కమిటీ శుక్రవారం సమావేశం నిర్వహించింది. బాధ్యులు మాట్లాడుతూ.. 30వ తేదీ సాయంత్రం 6.00 గంటలకు దో నెం బస్తీ హజరత్ ఖాసీం దుల్హా దర్గాహ్ నుంచి ఉర్సు ప్రారంభమవుతుందని చెప్పారు. ఇవి డిసెంబర్ 1వ తేదీ సాయంత్రం 7.00 గంటల వరకు కొనసాగుతాయని, ఖవాలి కార్యక్రమంతో ముగుస్తాయని చెప్పారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింట అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, భద్రాచలం బ్రాంచ్ వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కమ్మరిపంట్ల శ్రీనివాసరావు** S/o. **రాంమూర్తి**, **వయస్సు** :42సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం:** ఇ.నెం. 17-1-75, KSP Road, పాల్వంచ, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వృత్తహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి ఇష్టులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి చచ్చు అభ్యంతర ములకు నా క్షయింట బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్, ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన పాత పాల్వంచ యందు నేను మీకు విక్రయించిన సర్వే నెం. 12 మింజమలే, ఇంటి నెంబర్ 3-3-51 (Part),**డాక్యుమెంటేనెం.:4720/2023,** సంబంధించి కట్టడములు శిథిలమై ప్రస్తుతము ఖాళీ నివేశన స్థలముగా యున్న ఆస్తి మొత్తం వైశాల్యం 200.00 చ॥గ॥ /167.22 చ॥మీ॥ సదరు ఆస్తికి హద్దులు:**తూర్పు**:లోగాని లక్ష్మినర్సయ్య గారి స్థలము, **పడమర** :రోడ్, **ఉత్తరం**:సరికొండ మధురిమ కి ఈ రోజు నేను దఖలు పర్చిన ఇదే ఇంటి నెంబర్ తాలూకు స్థలం,**దక్షిణము** :ముళ్ళపాటి శ్రీకాంత్ గారు ఈ రోజు ఖరీదు చేసుకొని రిజిస్టరు ఇదే ఇంటి నెంబర్ తాలూకు స్థలం.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ముగ్గురిపై కేసు నమోదు

పాల్వంచ రూరల్, నవంబర్ 29 : పాత కక్షల నేపథ్యంలో జరిగిన ఘర్షణలో పాల్వంచ రూరల్ పోలీసులు శుక్రవారం ముగ్గురిపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోడిపుంజలవాగుకు చెందిన అజ్మీరా శ్రీనివాస్‌నాయక్‌కు అదే గ్రామానికి చెందిన జర్పుల ప్రవీణ్, రామ్మూర్తికి మధ్య పాత కక్షలు ఉన్నాయి. శుక్రవారం ముగ్గురు కర్రలతో కొట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. ఎస్సై సురేష్ ముగ్గురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

దీక్షా దివస్‌కు కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు

దీక్షా దివస్‌కు తరలివెళ్తున్న నాయకులు

దీక్షా దివస్‌కు బయలు దేరిన బైక్‌ర్యాలీ

పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీ వద్దిరాజు

దీక్షా దివస్‌లో పాల్గొన్న మాజీలు

పాల్వంచ, నవంబర్ 29 : పాత పాల్వంచకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ ప్రాంగణానికి కార్యకర్తలు, నాయకులు బయల్దేరి వెళ్లారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బైక్ ర్యాలీలు చేస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏనుగుల శ్రీను, తంబల్ల నాగసత్యం, కంచర్ల రామారావు, కాకటి సంపత్, పవన్, వంశీ, సాయికిరణ్, గణేష్, ధనుష్, రఘువరన్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సన్మానం

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 29 : దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు అరుదైన గౌరవం దక్కింది. వేదికపై మాట్లాడే అవకాశం ఇచ్చి వారిని ఘనంగా సన్మానించారు. వారికి శాలువా కప్పి పూలదండలు వేసి సన్మానించారు. సన్మానం అందుకున్న వారిలో దండిగల రాజేందర్, పోడియం నరేందర్, సిలివేరు సత్యనారాయణ, మోరె భాస్కర్, హుస్సేన్, కాపు కృష్ణ, మంతపురి రాజుగౌడ్, ఎడ్లపల్లి శ్రీను, ప్రకాశ్‌రావు, నాగమణి, బత్తుల వీరయ్య, సంకుబాపన అనుదీప్, సింధు తపస్వి, నవతన్, కొట్టి వెంకటేశ్వర్లు, దొడ్డా రమేష్, తుతా నాగమణి, గాజుబోయిన యేసుబాబు, చిన వెంకటేశ్వరరావు ఉన్నారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 29 : దీక్షా దివస్ సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. రాజ్యసభ సభ్యుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొని ప్రగతి మైదాన్‌లో ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, బానోత్ హరిప్రియానాయక్, మెచ్చ నాగేశ్వరరావు, ఉద్యమకారుడు దండిగల రాజేందర్, చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు.

దమ్మపేట : ఉద్యమకారులను సన్మానిస్తున్న నాయకులు

తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

దమ్మపేట, నవంబర్ 29: కొత్తగూడెంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ దీక్షాదివస్ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులను పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సన్మానించారు. సన్మాన గ్రహీతల్లో దొడ్డా రమేష్, తూతా నాగమణి, గాజుబోయిన ఏసుబాబు, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వరరావు ఉన్నారు.

అశ్వారావుపేట, నవంబర్ 29: అశ్వారావుపేట ఉద్యోగ

అశ్వారావుపేట: ఉద్యమ నాయకుడు ప్రకాశ్‌రావును సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

జేఏసీ నాయకుడు, ఉద్యమకారుడు యూఎస్ ప్రకాశ్‌రావును మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సన్మానించారు. నాయకులు పాల్గొన్నారు.

ఇల్లెందు, నవంబర్ 29: ఉద్యమకారులైన దిండిగాల రాజేందర్, సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేహిలాల్, అజ్మీర బావుసింగ్, డేరంగుల పోశం, కాశాని హరిప్రసాద్, ఎర్రబెల్లి కృష్ణయ్య, ఆదురి రవి, భూక్యా లాలునాయక్, కుమ్మరి కిరణ్‌కుమార్‌ను మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ సన్మానించారు. వారిని అభినందించారు.

ఇల్లెందు: ఉద్యమకారులను సన్మానించిన నాయకులు

కేజీబీవీ వంటశాల తనిఖీ

వంటశాలను తనిఖీ చేస్తున్న డీఈవో వెంకటేశ్వరాచారి

దుమ్ముగూడెం, నవంబర్ 29: స్థానిక కేజీబీవీని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాలలోని ఆహార పదార్థాలను, కూరగాయలను పరిశీలించారు. తాజా కూరగాయలతోనే వంట చేయాలని, నాణ్యత పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. ఎంఈవో సున్నం సమ్మయ్య, జీసీడీవో అన్నామణి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బియ్యం పరిశీలన

దుమ్ముగూడెం, నవంబర్ 29: మండలంలోని నర్సాపురం సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా సివిల్ సప్లై అధికారి రుక్మిణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన బియ్యాన్ని, సరుకుల రికార్డులను పరిశీలించారు. హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బియ్యం పరిశీలిస్తున్న సివిల్ సప్లై అధికారి

కొండరెడ్లు ఆర్థికాభివృద్ధి సాధించాలి

మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

అశ్వారావుపేట, నవంబర్ 29: ప్రభుత్వ సంక్షేమ పథకాలతో కొండరెడ్లు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఐటీడీఏ ఉద్యానాధికారి ఉదయ్ కుమార్ కోరారు. జీవనోపాధికి ఉపయోగపడే పథకాలను ఎంచుకోవాలని సూచించారు. మండలంలోని గోగులపూడి గ్రామంలో శుక్రవారం కొండరెడ్లతో ఆయన సమావేశమయ్యారు. సంప్రదాయ వృత్తులే కాకుండా సాంకేతిక, సంప్రదాయేతర వృత్తుల వైపు మొగ్గు చూపాలని సూచించారు. కొండరెడ్ల సంక్షేమానికి ఐటీడీఏ తోడ్పాటునిస్తుందని భరోసా ఇచ్చారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి నివేదిక ఇవ్వాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ గణాంకాధికారి ఉదయ్ భాస్కర్, జేడీఎంలు హరికృష్ణ, రాంకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సెర్ప్ ఏపీఎం వెంకటేశ్వర్‌రెడ్డి, సీసీ సత్తిబాబు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

పటిష్ట చర్యలతో చోరీల నియంత్రణ

మాట్లాడుతున్న సీఐ కరుణాకర్

అశ్వరావుపేట, నవంబర్ 29: పటిష్ట చర్యలతో చోరీలను నియంత్రణ సాధ్యమవుతుందని సీఐ కరుణాకర్ అన్నారు. చోరీల నియంత్రణపై ఆయన శుక్రవారం తన కార్యాలయంలో అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లోని బ్యాంక్ మేనేజర్లు, ఏటీఎం ఇన్‌చార్జిలతో సమావేశమయ్యారు. సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని, అవి నిత్యం పని చేసేలా చూడాలని, సెక్యూరిటీ గార్డులను నియమించాలని, అనుమానాస్పద వ్యక్తులు వచ్చినప్పుడు అలారం మోగేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ సమయంలోనైనా పోలీసులు అందుబాటులో ఉంటారని చెప్పారు. అత్యవసర సమయాల్లో 100కు కాల్ చేసి పోలీసుల సహకారం తీసుకోవచ్చని అన్నారు. ఎస్సైలు యయాతి రాజు, రామ్మూర్తి, సాయికిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ

నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 29: భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం అంతరాలయంలో మూలవరులకు సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు శుక్రవారం ధరింపజేశారు. నిత్య కల్యాణ మూర్తులకు బేడా మండపంలో కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

సింగరేణి జీఎంకు సన్మానం

టేకులపల్లి, నవంబర్ 29: సింగరేణి కేవోసీకి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ శుక్రవారం వచ్చారు. ఈ నెలలో ఉద్యోగం విరమించనున్న ఆయనను ఉద్యోగులు సన్మానించారు.

అభివృద్ధికి అఖిలపక్షం ఆమోదం

అశ్వాపురం, నవంబర్ 29: మల్లెలమడుగు పంచాయతీ అభివృద్ధికి ధాన్యం కొనుగోళ్లలో 40 కిలోల టిక్కీకి రూపాయి చొప్పున రైతులు ఇవ్వాలని కోరుతూ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. తీర్మాన పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి జ్యోతిరెడ్డికి నాయకులు ఇచ్చారు.

'ఓపెన్' అడ్మిషన్లకు గడువు పెంపు

బూర్గంపహాడ్, నవంబర్ 29: 2024–25 విద్యాసంవత్సరానికి ఓపెన్ ఇంటర్, టెన్త్ అడ్మిషన్లకు డిసెంబర్ 12వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు బూర్గంపహాడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 97019 16240 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

గవర్నర్ దత్తత గ్రామంలో అధికారుల పర్యటన

దమ్మపేట, నవంబర్ 29: గవర్నర్ దత్తత గ్రామమైన మండలంలోని పూసుకుంటలో తహసీల్దార్ నరేష్, ఐటీడీఏ అధికారులు శుక్రవారం పర్యటించారు. గ్రామాభివృద్ధిపై స్థానికులతో చర్చించారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన

టేకులపల్లి, నవంబర్ 29: కుష్టు వ్యాధి నిర్మూలనపై సులానగర్ పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి వైద్యాధికారి డాక్టర్ దినేష్ శుక్రవారం అవగాహన తరగతులు నిర్వహించారు. పీహెచ్‌సీలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వజ్జ పార్వతి, గన్య, దేవ, చంద్రకళ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ నిర్ణయం పట్ల హర్షం

ఎల్లయ్యరెడ్డి

పాల్వంచ, నవంబర్ 29 : పదో తరగత పరీక్షా విధానంలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి రద్దు చేయడం పట్ల స్థానిక ప్రముఖ విద్యావేత్త, ఎస్‌వీ ట్యూటోరియల్స్ కరస్పాండెంట్ ఎల్లయ్యరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల ప్రతిభా విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. విద్యార్థులపై ఒత్తిడి కూడా తగ్గుతుందన్నారు.

ఊరచెరువు సర్వే



ఊర చెరువును సర్వే చేస్తున్న అధికారులు

బూర్గంపహాడ్, నవంబర్ 29: మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ఊరచెరువు అభివృద్ధికి రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్, రోటరీ ఫౌండేషన్ కలిసి రూ.30లక్షలు సమకూర్చాయి. ఊరచెరువును తహసీల్దార్ ముజాహిద్, ఇరిగేషన్ శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించి, జాయింట్ సర్వే చేశారు. 13.30 ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉన్నట్లుగా తేల్చారు. చెరువు అభివృద్ధికి ఎలాంటి అభ్యంతరం లేదని, గ్రామసభ నిర్వహించి పనులు ప్రారంభించుకోవచ్చని చెప్పారు. ఎంపీవో సునీల్‌శర్మ, ఆర్ఐ ముత్తయ్య, ఇరిగేషన్ ఏఈ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

పినపాక (కరకగూడెం), నవంబర్ 28: మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో బుధవారం రాత్రి వల్లెపు సంపత్‌కు చెందిన పాడి గేదె విద్యుదాఘాతంతో మృతిచెందింది. పొలంలోని విద్యుత్ స్తంభం నుంచి మోటర్‌కు కనెక్ట్ చేసిన తీగ.. గేదె కొమ్ములకు చుట్టుకుని తెగింది. దీంతో ఈ ప్రమాదం జరిగింది. దీని విలువ రూ.50వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

ఉద్దీపకాలు పంపిణీ

ఉద్దీపకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో

భద్రాచలం, నవంబర్ 29: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల కోసం ఐటీడీఏ విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు 'ఉద్దీపకం' పుస్తకాలను రూపొందించారు. స్థానిక రాజుపేట కాలనీ పాఠశాలలో విద్యార్థులకు వీటిని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్ పంపిణీ చేశారు. ఐటీడీఏ ఏటీడీవో అశోక్‌కుమార్, ఎంఈవో తోటమళ్ల రమ, ఎస్‌సీఆర్‌పీ శ్రీదేవి, హెచ్ఎం భాష్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందన, ఆర్థిక సాయం

సాయికిరణ్‌ను అభినందిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, నవంబర్ 29: ఈ నెల 1 నుంచి 4వ తేదీ వరకు మంచిర్యాల జిల్లా గాంధారిలో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్వంచ మండలం రేగళ్ల తండాకు చెందిన సాయికిరణ్ ప్రతిభ చూపాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈయనను ఐటీడీఏ పీవో రాహుల్ శుక్రవారం తన చాంబర్‌లో అభినందించి, రూ.10వేలు అందించారు. క్రీడల అధికారి గోపాలరావు, ఏఎస్‌వో నాగేశ్వరరావు, ఈఎంఆర్ఎస్ పీఈటీ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

దళ కమాండర్ పూనెం రమేష్ అరెస్ట్

మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు, నవంబర్ 29: సీపీఐ–ఎంఎల్ (న్యూడెమోక్రసీ) అజ్ఞాత దళ కమాండర్ పూనెం రమేష్‌ను అరెస్ట్ చేసినట్లు ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను ప్రకటించారు. రమేష్‌ను శుక్రవారం విలేకరుల సమావేశంలో హాజరుపరిచారు. డీఎస్పీ తెలిపిన వివరాలు.. ఇల్లెందు మండలం కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లాపురం గ్రామానికి చెందిన పూనెం రమేష్ అలియాస్ రమేష్/బాబు/వినోద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతడు 2013 నుంచి అజ్ఞాత దళంలో తిరుగుతున్నాడు. వ్యాపారులను, అటవీ అధికారులను బెదిరించడం సహా ఆరు కేసులు ఇతనిపై ఉన్నాయి. సీఐ లోడిగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ ప్రదర్శన

ఇల్లెందు, నవంబర్ 29: పూనెం రమేష్‌ను కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేస్తూ సీపీఐ–ఎంఎల్ (న్యూడెమోక్రసీ) నాయకులు, శ్రేణులు ఇల్లెందులో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. ఆవునూరి మధు, గౌని ఐలయ్య, బండారి ఐలయ్య, ముక్తి సత్యం, తుపాకుల నాగేశ్వరరావు, కోల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

భద్రాచలం, నవంబర్ 29: తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండుతో మధ్యాహ్న భోజన కార్మికులు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎంఈవో తోటమళ్ల రమకు వినతిపత్రం ఇచ్చారు. సీఐటీయూ నాయకులు నకిరికంటి నాగరాజు, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.